
సంస్కారం డబ్బుతోనూ పైపై నాగరికతతోనూ దొరికేదిగాదు. ప్రక్క మనిషిని నమ్మి ప్రేమించే సహృదయంవల్ల వచ్చేది. అది వున్నప్పుడు యెదుటివాళ్ళలో యే తప్పూ కనిపించదు. ఎదుటి మనసులో తప్పు చూసే మనిషికి ఎదలో తప్పు కనిపించదు.

నిశ్చింతగా పడుకొని నవల చదువుకుంటున్న సుజాత. ఎవరో బజర్ నొక్కడంతో పుస్తకం ప్రక్కన పెట్టి వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా నిలబడ్డ సుధాకర్‌ని ఓ క్షణం నమ్మలేనట్లుగా చూసి వెంటనే తేరుకొని రండి లోపలకి అంటూ గుమ్మం ప్రక్కగా నిలబడింది.



# విషపురుగు

## పోతిన వసుంధరాదేవి

సుధాకర్‌ని సోఫాలో కూర్చోపెట్టి, కొంత మనసు స్థిమితపరుచుకోవటం కోసం, మంచినీటికన్నట్టు వంటగదిలోకి వెళ్ళి చల్లటి నీటితో తిరిగొచ్చింది.

తనవంకే తదేకంగా చూస్తున్న సుధాకర్ చూపుల్ని తప్పించడానికన్నట్టుగ "ఎప్పుడు రావటం - ఇప్పుడు ఎక్కడ వుంటున్నారు?" అంది ఏవేవో వెనకటి ఆలోచనలు, భావాలు, స్మృతులు - తరుము కొస్తుంటే బలవంతాన అణచిపెడ్తూ.





"స్నేహితుడిగా చూసి పోదామని వచ్చాను మాటిమాటికి సెలవు దొరకదు."

"నేనూ అంతే అనుకున్నానులే, అంత కన్నా ఏం మిగిలింది మన మధ్య. యింక ఎప్పటికీ నిన్ను చూడకూడదు అనుకున్నాను తర్వాత తర్వాత చూడక పోయినా పర్వాలేదనుకున్నాను. కాని యిప్పుడు చూడటంతో ఎంతో ఆనందం కలిగింది" మాటలో ఎప్పుడూ అదే కరుకుదనం అదే సూటిదనం అనుకున్నాడు.

"కూర్చో యిప్పుడే వస్తా" అంటూ లోనికి వెళ్ళింది.

'ఇంట్లో ఎవరి అలికిడీలేదు. పిల్లలు స్కూలుకు వెళ్ళివుంటారు. అప్పటికంటే గుండె నిబ్బరం యింకా పెరిగినట్లువుంది.

'సుధా, సుధా అంటూ తిరిగే ఈ అమ్మాయి ఎంత పెద్దదైపోయిందో. ఎంత తీరుగా, తాపీగా మాట్లాడుతుందో' అలోచిస్తున్నవాడల్లా "ఉండటం శ్రీనగర్. రావటం రెండురోజుల క్రితం. ఇప్పుడిక్కడికి రావటంమాత్రం నిన్ను చూసి పోదామని వచ్చాను - చాలా మారిపోయావు సుజాతా." నూలు చీర, నుదుట కుంకుమబొట్టు, భర్త - యిద్దరు బిడ్డల తల్లి బాధ్యతగల గృహిణిగా నిండుతనం మూర్తీభవించినట్లుగా వుంది "అవును పది సంవత్సరాల కాలం కాస్తా, కూస్తా" అంది - చిన్నగా మందహాసం చేస్తూ దాదాపుగా మరచిపోయింది అతన్ని.



ఎంత నిలకడగా మాట్లాడుతుందో తొణక్కుండా. ఎప్పుడూ అంతే. సెల్ఫ్ కాన్ఫిడెన్స్: ప్రొద్దుపోయే వరకు, గంటల తరబడి మాటాడుకున్నా, తన పరిధిలో నుంచి ఒక స్టెప్ ముందుకు వేసేదికాదు. తనను వెయ్యనిచ్చేదికాదు, విధి మరో తీరుగా వున్నట్లయితే, తన ఇల్లాలు అయి వుండేది.'

ఏవో రెండు మూడు రకాల టిఫిన్లు తెచ్చి ముందు పెట్టి - "తీసుకోండి. మీరు ఏమి ఆలోచిస్తున్నారో నాకు తెలుసు. పాత ఆలోచనలు కట్టిపెట్టి మంచి మిత్రుడిలా నాలుగు మాటలు మాట్లాడి వెళ్ళండి. చాలా కాలానికి కనిపించారు" అంది స్వచ్ఛంగా నవ్వుతూ. ఆ విధంగా చాలా మాటలు మాట్లాడుకున్నారు. ఆ మాటల్లో యిద్దరి కుటుంబ విషయాలు, మంచి చెడ్డలు, తన భర్త, పిల్లల విషయాలు. తన తల్లిదండ్రులు ఎట్లా పోయారో అన్నీ దొర్లిపోయాయి. "త్వరలో వచ్చి పెళ్ళి చేసుకొని తీసుకువెడతానన్న మనిషి రెండు ఏళ్ళవరకు పత్తాలేకుండాపోయాడు. యీడొచ్చిన పిల్లను ఎన్ని రోజులు వుంచుకొంటారు ఇంట్లో."

అతను టైము చూసుకుంటూ లేచాడు వెళ్ళటానికి, చాలా సేపు అయిందనుకుంటూ.

ఇప్పుడిక, నిష్ఠూరాలు, అర్థాలు, అపార్థాలు అనవసరం అనుకుంది. వెనకటి విషయాలు అతను ఎత్తబోయినా వారించింది.

"రావుగారు ఆఫీసునుంచి వచ్చే టయిం అయిందిగా వుండండి. పరిచయంచేస్తాను - కాసేపట్లో వచ్చేస్తారు." అంటూ ఆపు చేసింది. యిద్దరు బాల్యమిత్రుల్లా చాలా మాటలు మాట్లాడుకున్నారు.

మరో అరగంటకల్లా కాన్వెంటునుంచి పిల్లలు, ఆ తరువాత శంకర్రావు వచ్చారు.

సుధాకర్‌ని తన క్లాస్‌మేటుగా పరిచయం చేసింది. ఇద్దరి కుటుంబాలు ఎంత క్లోజ్‌గా వుండేవో చెప్పింది

"గ్లాడ్ టు మీట్ యూ" సుధాకర్ చెయ్యి అందించాడు. ఆ చెయ్యి అందుకున్నాడు శంకర్రావు "సేమ్ టు మి" అంటూ.

చిన్నప్పటివాళ్ళ ఆటలు, స్నేహం అతను ఎంతగా ఆటపట్టించి ఏడిపించింది ఫ్రైన్‌గా చెపుతుంటే సుధాకర్ కొంచెం కలవరపడ్డాడు.

అతను ఎంత బ్రాడ్‌మైండెడ్ కాకపోతే అలా వివరించి చెబుతుంది తనను గురించి అనుకున్నాడు.

అన్నీ నవ్వుతూ విన్నాడు శంకర్రావు.

లేచి వెళుతూ ఒకసారి కాశ్మీర్ రమ్మని వాళ్ళని ఆహ్వానించి సెలవు తీసుకున్నాడు.

శంకర్రావు ఆ తరువాత రెండు రోజుల వరకు ముభావంగానే వున్నాడు సుజాతతో.

వాళ్ళ యిద్దరి మధ్య స్నేహమేనా అంతకు మించింది ఏమైనా వుందా? ఏమీ లేకపోతే యిన్ని ఏళ్ళల్లో ఒక్కసారి అయినా అంత గొప్ప స్నేహితుడు వున్నట్లు అతని మాట చెప్పకుండా వుంటుందా? పోనీ యింకేదైనా వుండి వుంటే అంత నవ్వుతూ యిద్దరి ఆడపిల్లల మధ్య వున్న స్నేహంలా అట్లా ఫ్రైన్‌గా ఎలా చెప్పగలుగుతుంది.

అతని ప్రవర్తన సుజాతకి చాలా బాధగా వుంది. అతని తత్వం తెలుసు.

# ఫ్రెంచి

ఉచిత పోస్టలు ట్యూషన్. 4 మాసముల సర్టిఫికెట్ కోర్సు. వివరములకు సొంత చిరునామా కలిగిన పోస్టలు కవరు పంపండి.


Principal
IMPERIAL INSTITUTES (PLF)
Doriwalan Delhi-5

# నెరసిన జుట్టు

రంగువల్ల కాదు మా 'కేశరంజని' ఆయుర్వేదిక్ హెయిర్ ఆయిల్ నెరసిన జుట్టుకు మామూలు నల్లరంగు వస్తుంది. పైగా అది మెదడుకు, కళ్ళకు మంచి టానిక్కు. ధర రు. 12/- సంతృప్తి శాశ్వత ఫలితానికి 3 సియల్సు రు. 27/-

SHYAM AYURVED BHAVAN (S 5)
P.O. Katri Sarai (Gaya)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ - రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి .. నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17

ఉచితము! ఉచితము!

# తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి వివరాలు :

BHARAT AYURVEDASHRAM (M)
Post Katri Sarai (Gaya)


అయినా తను చెప్పకుండా వుండలేక పోయింది పెళ్ళి అయిన మొదటి రోజులో అతడి స్వభావం తెలియకుండా ఈ మాట చెబితే ఏమి అవుతుందో అనుకుంది. ఆ తరువాత చెబితే లాభమూ లేదు. చెప్పక పోతే నష్టమూ లేదు అనుకుంది. తప్పు అయినా ఒప్పు అయినా దాపరికం లేకుండా చెప్పే నైతత్వం తనది. పదేళ్ళ కాపురంలో తనను అర్థం చేసుకోలేరా. తన గురించి తను వివరించి చెప్పుకోవాలా? నేను యిటువంటి దాన్ని - నన్ను నమ్మండి మా యిద్దరిమధ్య స్నేహం తప్ప మరేదీ లేదు అని సినిమా డైలాగ్సు వేస్తేగాని నమ్మకం, తృప్తి కలగదా, నిజంగా యిందుగురించే అతను అనుమానం పడుతూ బాధపడుతుంటే ఆ కాంప్లెక్సును తను క్షమించలేదు. అతని మౌనాన్ని భరించనూ లేదు ఆ రోజు రాత్రికి అడగటానికే సిద్ధపడింది. పిల్లలు యిద్దరు పెందలాడే నిద్రపోయారు. యిద్దరూ మౌనంగానే భోజనం చేశారు ఆ రోజు బెడ్ దూమ్ కిటికీలోనుంచి చల్లని గాలి వచ్చి తాకి పోతోంది.

శంకర్రావు పేపరు చూస్తున్నాడు. దిండ్లు బెడ్ షీట్సు సరిచేస్తూ అడిగింది "శ్రీవారి మౌనానికి కారణం తెలుసుకోవచ్చా!"

మౌనమే సమాధానం అయింది.

పేపర్లో నుంచి తలెత్తలేదు శంకర్రావు.

సుధాకర్ గుర్తువచ్చినప్పుడల్లా అతని ఒళ్ళు కంపరం ఎత్తిపోతుంది. అతని ఆరు అడుగుల పర్సనాలిటీ గుర్తుకు వస్తుంటే మరీ కుంచించుకుపోతుంది అతని శరీరం బలిష్టమైన ఒళ్ళు, కోటేరులాంటి ముక్కు గుబురుమీసాలు చూపర్లని యిట్టే ఆకట్టుకొని స్నేహం చేసుకోగల కళ్ళు - అతని విగ్రహం కళ్ళముందు నిలిచింది ఆ టేబుల్ మీదవున్న ప్లేట్లు ఆ వాతావరణం చూస్తుంటే చాలా సేపటినుంచే మాట్లాడుకున్నట్లుగా వుంది. పైగా యింట్లో ఎవరూ లేకుండా ఛీ! ఛీ అతని మనసు కుతకుత వుడికిపోతోంది

"మీకేమైనా డౌట్సు వుంటే సూటిగా అడగండి. మీకు తెలుసుగా నా మనస్తత్వం బాధకుండా సమాధానం చెబుతాను. అంతేగాని లోపల బాధపడ్తుంటే పరిష్కారం ఎలా దొరుకుతుంది." డైలాగ్సుకేం తక్కువలేదు అనుకుంటూ, "పెళ్ళివరకూ వచ్చిన ప్రేమ కలాపాలు, పెళ్ళి కాకుండా ఎందు కాగిపోయినట్లో తెలుసుకోవచ్చా? పెళ్ళికాక ముందు చెప్పలేదు. పెళ్ళి అయిన తరువాత కూడా దాచిపెట్టటంలోని ఆంతర్యమేమిటో ఆ హీరోకి ఏమి తక్కువయిందని ఈ హీరోయిన్ నిరాకరించారు! లేకపోతే యిష్టమైనంతకాలం తిరిగి ఆ దౌర్భాగ్యుడు పలాయనం చిత్తగిస్తే నేను తేరగా దొరికితే మెళ్ళో మూడుముళ్ళు వేయించుకున్నారు కాబోలు" అతని కంఠంలో చెప్పలేని హేళన ధ్వనించింది

అతని మాటలు బాధకలిగించాయి సుజాతకి. అతను అట్లా మాట్లాడుతాడనుకోలేదు ప్రేమించుకున్న అందరికీ పెళ్ళిళ్ళు జరిగితే యిన్ని కథలకి, యిన్ని సినిమాలకి అవకాశం ఎలా వుంటుందనుకుంది. ఆ చాప్టర్ అయిపోయింది. తను జీవితంలోకి ప్రవేశించినాక అయినా యిన్నేళ్ళు కాపురం చేసి యిద్దరు బిడ్డల తల్లి అయిన తనని ఈ విధంగా ఎటా అడగ్గలుగుతున్నారో ఈ రెండు రోజుల వ్యవధిలో కూడా మనసు సరిపెట్టుకోలేక. మాట ఇంత వాడిగా విసురుతున్నారంటే అనుమాన బీజాలు చాలా దట్టంగా మొలకెత్తివుంటాయి. మెదలకుండా వూరుకుంటే ఆ వూహాలే బలపడిపోవచ్చు.

"ఇన్నాళ్ళూ అవసరం రాలేదు చెప్పలేదు" సాధ్యమైనంత తేలిగ్గా అంది.

"కాదు నువ్వు చెప్పకూడదనే దాచిపెట్టావు నా నుంచి" అతని కంఠం చాలా తీవ్రంగా వుంది.

"వాడండి నేను ఆ విషయంలో ఎక్కువగా వాదించి మిమ్మల్ని మరింతగా రెచ్చగొట్ట దలచలేదు. నేను తప్పు ఏమీ చెయ్యలేదు నన్ను నమ్మండి అంటూ ఏడ్చి మిమ్మలని బ్రతిమాలుకోవటానికి నా మనస్సు అంగీకరించటంలేదు. ఎందుకంటే నా వల్ల తప్పులేదుకాబట్టి. ఇద్దరం ప్రేమించుకున్న మాట నిజం. పెళ్ళివరకు రావటం కూడా అబద్ధంకాదు మా యిద్దరి వైపు పెద్దవాళ్ళల్లో ఎవరికి ఎట్టి అభ్యంతరాలు లేవు. సరదాగా ఇంటర్వ్యూ కెళ్ళిన అతనికి ఆర్మీలో సెలక్టు అయినట్లుగా యింటిమేషన్ వచ్చింది ఆర్మీలో చేరేటట్టు అయితే మా పెద్దవాళ్ళు ఒప్పుకోలేదు నేను ఎటూ చెప్పలేకపోయాను "రెండు సంవత్సరాలలో తప్పకుండా తిరిగి వస్తాను. నా కోసం ఎదురుచూస్తావు కదూ" అంటూ నన్ను ఒదులుకోలేక తను కోరుకున్న జాబ్‌ని ఒదులుకోలేక చివరికి డ్యూటీలో జాయిన్ అయిపోయాడు. కొద్దిరోజులు లెటర్లు వచ్చినాయి. ఎటూ ఆ సంబంధం వదులుకోవడం నిశ్చయం కాబట్టి. వేరే సంబంధం చూశారు. పెళ్ళి అయిన తరువాత అతన్ని పూర్తిగా మర్చిపోయాను.

"మనువు ఒకచోట. మనసు ఒకచోట" అన్నట్లుగా రెండు పడవల మీద కాళ్ళుంచి ప్రయాణం చేయటం అసంభవం అని నాకు తెలుసు. ఒకప్పుడు నేను తప్పు చేసి వున్నట్లయితే మీకు తప్పకుండా తెలియచేసే మీ జీవితంలోకి ప్రవేశించేదాన్ని. ఆ బరువు మొయ్యలేక నా మనస్సు తేలిక పరచుకుందామనే స్వార్థంతోనైనా మీకు తెలియజేసి మీకు యిష్టమైతేనే మిమ్మల్ని పెళ్ళాడేదాన్ని. నాకు ఆ అవసరం కలగలేదు. యింక ఈ విషయాలు మర్చిపోయి మనం ఎప్పటిలాగా వుండగలిగితే సంతోషం" మాటలోని తీవ్రతని సాధ్యమైనంతవరకు తగ్గించి మాట్లాడింది. అంతా విన్నాడు శంకర్రావు కాని ఏం మాట్లాడలేదు. అతనేదో మాట్లాడాలని మాట్లాడతాడని తనుకూడా ఏం ఎక్స్‌పెక్టు చెయ్యలేదు. మెడవరకు దుప్పటి లాక్కొని ప్రక్కకి తిరిగి పడుకున్నాడు. తనుకూడా మరో దుప్పటి కప్పుకొని మరో ప్రక్కకు తిరిగి పడుకుంది. ఆ తర్వాత తన మాటలకి తనకే నవ్వొచ్చింది. తన నిజాయితీని ఎట్లా వ్యక్తం చెయ్యాలో తెలీక అలా మాట్లాడింది. నిజంగా తను తప్పు చేసి ఒకప్పుడు నావల్ల ఈ పొరపాటు జరిగింది. నన్ను స్వీకరిస్తారా అని అడిగితే పెళ్ళిచేసుకోవటానికి ముందుకొస్తాడా· పరాయి మగాడి గాలి తగిల్తేనే పెళ్ళాం మైలపడిపోతుందేమో అని కంగారుపడ్తారే, అటువంటిది చెడిపోయిన ఆడదాన్ని వుద్ధరించటానికి ఎవరు సిద్ధపడతారు. చెడిపోయిన ఆడది అంటే గుర్తొచ్చింది. వారం రోజులనాటి మాట. తనకెట్లాగు యిక ఆ రాత్రికి నిద్రపట్టే యోగం లేదనుకుంది. వారం రోజులనాడు జమున. శ్రీపాదు వాళ్ళ అయ్యగారు ఇంట్లో లేకుండా చూసి వచ్చాడు నాలుగేళ్ళ పిల్లని చంకనేసుకొని.

"ఏం శ్రీపాదు యిటావచ్చావు" అంది. పిల్లకి ఒంట్లో బావుండలేదేమో— అటువంటప్పుడు వచ్చి మా ఫామిలీ డాక్టరు లీలావతితో నా ద్వారా మందులిప్పించటం అలవాటే

వాడు నసుగుతూ నించున్నాడు "అమ్మా దుర్గ నాలుగు రోజుల్నుంచి లేవడంలేదు. ఒకటే వాంతులు. మనిషి నీరశించిపోతుంది. దాన్నోపాలి లీలమ్మగారి దగ్గర చూపించండమ్మా." అంటూ దీనంగా నిలబడ్డాడు. మరి నాలుగు రోజుల్నుంచి వాంతులు అవుతుంటే ఎందుకు తీసుకురాలేదు. పనికిరాలేదు ఎందుకో అను

GR

పెండ్లి కుమారుని హుందాకు తగిన సూటింగ్, షర్టింగులు, డార్క్‌స్ప్యాబ్, సిల్వర్‌టచ్. టెర్రివూలు అందమైన మీకు ఆనందానుభూతులను కలిగించు గ్వాలియర్ సూటింగ్, షర్టింగులకు దయచేయండి.

గ్వాలియర్ సూటింగ్ షోరూం

శ్రీ లక్ష్మీ A.C.

కొత్తగూడెం.




SPRINGFIELD AGENCIES (Regd.)
E-32 FATEH NAGAR NEW DELHI-110018

ORDER FORM ---- POST TODAY ----

*The Manager* A J P — 2
*Springfield Agencies (Regd.), New Delhi-110018*
*Dear Sir,*
*Please send me One Springfield Supershot-77 Air Rifle on Rs. 20 - per month instalment alongwith all the documents for possession. As per your instalment system I agree to pay the instalments regularly.*

NAME.......................... AGE......YEARS
ADDRESS..........................................
P.O.............. PIN ☐☐☐☐☐☐ DIST..............
OCCUPATION.................. SIGN..............

FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS
DO NOT SEND ANY ADVANCE WITH THIS ORDER

కున్నాను. నేనే కబురుపెడ్తాం అనుకుంటు న్నాను" అన్నాను కొంచెం మందలించే ధోరణిలో.

"అయ్యే తగ్గిపోతాయని వూరుకుం దమ్మా. నేను చెపుతూనే వున్నాను అమ్మ గారి దగ్గరకెళ్లవే డాక్టరమ్మదగ్గరకు తోలు కెళ్తారని. నా మాట వింటేగా అది. చిటుకు మటుకు ఇంటా బయటా తిరుగుతుందే తప్ప. అది తొంగునుంటే నేను చూడ లేనమ్మా" అంటూ చాలా బెంబేలు పడి పోయినట్లు మాట్లాడాడు.

"సరే ఈ పూట పంపించు నేను వెంట బెట్టుకెళ్ళి ఇంజక్షను చేయిస్తాను" అన్నాను. వాడు వెళ్ళిపోయాడు. మరి కాసే పటికి దుర్గను వెంటబెట్టుకొచ్చాడు. చాలా డీలా పడిపోయింది ముఖం పీక్కుపోయి కళాకాంతులు లేవు. ముక్కుకి తెల్లఅయిదు రాళ్ళ విసనకర్రపుడక, చెవులకి తెల్లరాళ్ళ కమ్మలు. చామన ఛాయ ఎఱ్ఱ తళతళ లాడే కళ్ళు నుదుట నయాపైసంత బొట్టు. ఎప్పుడు చూసినా దాని ముఖాన నవ్వు. సంతోషంతప్ప విచారం అనేది చూడలేదు తను. ఇన్నాళ్ళబట్టి తిండి తిన్నా తినక పోయినా ఒక్కలాగే వుండేది. ప్రేమగా లాలింపుగా చూసుకునే దాని మొగుడే ఆ సంతోషానికి కారణం అనుకునే దాన్ని. నిజంకూడా అంతే. శ్రీపాదుకి అదంటే వల్లమాలిన అభిమానం. గుండెలో నుంచి సంతోషం పొంగు కొస్తుంటే వాడి మాటలు చెపుతూ పనిచేసు కొనేది. దాని మొఖంలో అలసటే కన పడేదికాదు పని చేస్తున్నంతసేపు మొగుడి మాటలే చెప్పుండేది. అయిదు ఆరు ఇళ్ళల్లో పాచిపని అవలీలగా చేసుకు పోయేది. అలుపు అంటే ఏమిటో ఎరగని దున్న మూడు కాన్పులైనా వారం తిర కుండా బిడ్డను తెచ్చుకొని పనిలో జొర పడిపోయేది.

"ఇంకో పది రోజులు విశ్రాంతి తీసుకో రాదటే దుర్గా" అంటే.

"ఇంట్లో తోచుబడికాదమ్మా" అనేది. అటువంటిది యిట్లా చూస్తుంటే ఎలాగో అనిపించింది.

"పాచిపోయిన వస్తువులేమైనా తిన్నా వంటే అజీర్తి చేసుంటుంది. వెంటనే రానక్కర్లా" అంటూ దాని నిర్లక్ష్యానికి కోప్పడ్డాను.

వంచిన తల ఎత్తలేదు. దాని ముఖం అంత వాడిపోయి వుండటం ఎప్పుడూ చూళ్ళేదు నేను.

ఇల్లు చూస్తూ వుండరా అని వాడికి చెప్పి రిక్షాలో దుర్గను తీసుకొని బయలుదేరాను.

డాక్టర్ లీలావతితో మాట్లాడ్డం నాకు సరదా. అందుకని ఆవిడ బిజీగా లేనప్పుడు లోనికెళ్దాం అని బయట వెయిట్ చేశాం. ఇంపార్టెంటు కేసులన్నీ అయిన తరువాత లోనికి వెళ్ళాం.

దుర్గ పరిస్థితి అంతా చెప్పాను. లోనికి తీసుకెళ్ళి పరీక్ష చేశారు.


"సుజాతా ఈ అమ్మాయికి మూడవ మాసం గర్భిణి. వాంతులు తగ్గటానికి యిప్పుడో ఇంజెక్షన్ చేస్తాను. టాబ్లెట్సు. టానిక్కు రాసిస్తాను. నెలకోసారి తీసుకొచ్చి చెకప్ చేయించు" అంటూ మందులు రాసి ఆమె సహజ ధోరణిలో ప్రిస్క్రిప్షన్ రాసి ఎలా వేసుకోవాలో చెప్తున్నారు.

నేను కళ్ళు అప్పగించి అట్లాగే చూస్తు న్నాను డాక్టరుగారివంక ఉలుకు పలుకు లేకుండా. నా మెదడులో హోరు బయలు దేరింది. దుర్గవంక చూశాను. అది నిశితంగా నేల చూపులు చూస్తూ నిల బడింది. దాని కళ్ళు నాకు కనిపించడం లేదు. భావాలు వెతకాలంటే మందుల చీటీ తీసుకొని మందులుకొని బయటకొచ్చి రిక్షా ఎక్కాం. శ్రీపాదు ఆరునెల్ల క్రితం ఆపరేషను చేయించుకున్నాడు. నాకు బాగా తెలుసు. ఆ మాటే దాన్నడిగాను దార్లో. "అవునమ్మా" అంది. దాని కళ్ళు రెండూ వర్షించటానికి సిద్ధంగావున్న నల్లని మేఘాల్లా వున్నాయి. దాని ఆలోచ నలు ఎట్లావున్నాయో నాకు తెలీదు. కాని నా ఆలోచనలు చాలా చాలా దూరం పరు గెత్తుతున్నాయి. అడ్డూ ఆపు లేకుండా దాని బ్రతుకు బజారున పడేరోజు వచ్చింది. ఈ మాట విన్నాక వాడు వూరుకుంటాడా- తన్ని బయటకు తరిమేస్తాడు. మరో నాలుగిళ్ళు ఎక్కువ పాచిపని చేసుకొని బ్రతకాలి. జీవచ్ఛవంలా గడపటం దాని నుదుటరాసి వుంది కాబోలు. దాని బాధ్యత నాకు అప్పజెప్పాడు. వాడికా విషయం చెప్పాలో వద్దో తేలడంలేదు. నా ప్రక్కనే కూర్చున్న దాని ముఖంకూడా భారమంతా దేవుడుమీదవేసిన భక్తురాల్లా నామీదపడేసి. ఏం చేసినా మీరేనమ్మగారు అన్నట్లు గాచుంది

ఇల్లు దగ్గరపడింది. వాడికేదో ఒకటి చెప్పాలి. ఏం చెప్పాలి— ఆలోచనలు వేధిస్తున్నాయి. మం రిక్షా దిగ్గానే గబగబా ఎదురొచ్చాడు. "ఏదే అన్నారా అమ్మ గారు" అన్నాడు ఆత్రంగా. వాడు ముందు గానే వూహించుకొని వుంటాడు. వాడనేది ఏమిటో తెలీనట్టుగా వాడివంక నిబ్బరంగా చూశాను. "సీతలకాయ అదంటే ఏమిట్రా అన్నాను మాటను తేల్చేస్తూ."

"అదే నమ్మా నెల తప్పిందా అని" అన్నాడు నసుగుతూ.

"నువ్వు ఆపరేషను చేయించుకుంటే దానికి నెలెట్లా తప్పుతుందిరా పిచ్చి వెధవా" అన్నాను కొంచెం సాగదీస్తూ. "లేదమ్మా నాకు ఆపరేషను ఒక ప్రక్కే చేశారు. రెండోప్రక్క మొదలెట్టబోయే సరికి భయంవేసి. బల్లమీద నుంచి ఒక్క దూకు దూకి పారిపోయి వచ్చాను. కాంపౌండరు, వార్డుబోయ్, నర్సమ్మలు ఎంటబడితే - ఆరికి నేనెక్కడ దొరుకుతా నమ్మా-ఇంటికొచ్చి దీనిక్కూడా చెప్పలా ఇటిట్టా జరిగిందని. పిచ్చిమొఖంది నాకు ఆపరేషను అయిపోయిందనుకొంటోంది. నెల తప్పిందని అనుమానం వచ్చే గవర్నమెంటు ఆసుపత్రికి పోతే పరీక్ష చేసి ఆ ప్రక్కకూడా చేయించుకోపోతే నీకు ఛీ. పిల్లలు పుడతార్రా అన్నాడు డాక్టరు



బాబు." వాడు నవ్వుతూ చెబుతుంటే నాకు కొండంత బరువు తగ్గినట్లు అయింది. వాడిమాటలు వింటూ. దుర్గ చివ్వున తలెత్తి. ఇది నిజమా, అబద్ధమా అన్నట్లు వాడి కళ్ళల్లోకి చూస్తోంది. నా మాటలు నిజం దుర్గా అన్నట్లున్నాయి వాడి చూపులు. దానికి గర్భిణి అనే వాడికి బాగా నమ్మకం తోచి నట్లుంది.

అదికుండా తేలిగ్గా నిట్టూర్చినట్లు శ్వాస వదిలింది. బిడ్డను తీసుకొని దుర్గను వెంట పెట్టుకొని వాడు వెళుతుంటే వరండాలో అట్లాగే చూస్తూ నిలబడిపోయాను. నెత్తి మీద నుంచి ఎంతో బరువు దించుకొన్న ట్లుగ వుంది.

ఆ మరునాడు ప్రొద్దుటే శ్రీపాదు ఒక్కడే వచ్చాడు. వాడి ముఖం వాడిపోయి వుంది. నిన్న గర్భిణి అని విన్నప్పుడు వున్నంత సంతోషం వాడి ముఖంలో లేదు.


"ఏం శ్రీపాదు యిట్లా వచ్చావు దుర్గకి వాంతులు తగ్గాయా" అని అడిగాను. నిన్నటి వాడి ముఖంలో సంతోషం తెచ్చిపెట్టు కొన్నదని నాకేం తెలుసు. "దుర్గ ఒటి అమాయకురాలమ్మా. అడవిగొడ్డు చాకిరి చేస్తుంది. పిల్లల్ని కంటుంది. వాళ్ళని ప్రేమగా చూసుకుంటుంది. నేనంటే ప్రాణం పెడుతుంది." వాడేమీ వుపోద్ఘాతం లేకుండా చెపుతున్నాడు "కాని-దానికి వెనక, ముందు ఆలోచన తెలవదు. ఏ పులో పుట్రో మీదపడుతుంటే నాలుగు వేపులకి పారచూసుకొనే తెలివితేటలు దానికి లేవమ్మా. నాలుగిళ్ళకి చాకిరీకి పోతుంది. ఒద్దులేవేఇంటిపట్టు నుండమంటే వినదు. నీ ఒక్కడి కష్టం తింటూ కూకో మంటావా అంటుంది. దాన్ని ఏ విష పురుగో కాటేసింది. ఆ విషమే దాని జీవి తాన్ని. నా జీవితాన్ని నష్టపెట పూంచింది. కావాలని అది ఏ తప్పు చెయ్యదు. అది నా అంతరాత్మకి బాగా తెలుసమ్మా. రెండు నెలల్నుంచి రాత్రి పూట నాకు తెలవకుండా ఒకటే ఏడుస్తుంది. నేను ఎరగనట్టె వుంటాను. నా ఆపరేషన్లో ఏమీ తప్పు లేదమ్మా. చూపించుకొచ్చాను. ఇన్నాళ్ళు నా మనస్సు మనసులోలేదు. దానితో యిన్నాళ్ళనుంచి కాపురం చేస్తు న్నాను. బంగారం ఎటువంటిదో అది అటు వంటిదమ్మా. తాచుపాము కుడితే ఏం చేస్తాం మందేయించుతాం. మాకేయించు తాం. మనిషిని బ్రతికిచ్చుకుంటాం. అంతేగాని మనిషిని వదులుకోలేంగదా.

ఇది కూడా అంతేనమ్మా. అందుకే దాని ముందు అబద్ధమాడాను. లేకపోతే అది మళ్ళా ఇదివరకటిలా నాతో వుండలేదు. అది సంతోషంగా లేకపోతే నా జీవితం ఒట్టిదేనమ్మా.

ఇకదాన్ని ఎవరింటికీ పనిలోకి పంపను. దాని ఒంట్లోనుండి ఆ విషం కక్కించి ఆపరేషను చేయించేయండి. ఒక్కసారే పిల్లలు లేకుండా కూడా దానికే చెయ్యం చేయండి. నిజం తెలిస్తే అది బతకదని అబద్ధం ఆడాల్సొచ్చింది. వుంటానమ్మా వస్తాను" అంటూ బరువుగా అడుగులేసు కుంటూ వెళ్ళిపోయాడు శ్రీపాదు కళ్ళు తుడుచుకొంటూ. వాడి మాట ధోరణికి ఆ ఎనలైజింగ్ పవర్‌కి, స్థాణువులా నిల బడిపోయాను

ఆ తర్వాత వారంరోజులకి హాస్పిట ల్నుంచి డిశ్చార్జి అయి తిరిగొచ్చింది దుర్గ. రెండు ఆపరేషన్ల తర్వాత తోడుగ బాసటగ నిలిచిన భార్య మీద ఎంతనమ్మకం, వాడికి ఎంత ఆపేక్ష. నిజంగా ఒకరి మీద మరొక రికి అంత నమ్మకమే లేకపోతే తోడుగ బ్రతకటం అనవసరం. యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనను మనస్ఫూర్తిగా సమ ర్థించుకొని సరిపెటుకొన్నాడు. దానితో గడిపిన సాంగత్యాన్ని తృటిలో తెంచుకో లేకపోయాడు. ఎంత తెగింపు. "ఎంత మనో ధైర్యం లేకపోతే ఆ నిర్ణయానికి రాగలుగు తాడు", బ్రతికినంతకాలం తననే అంటి పెట్టుకొని వుండే భార్యమీద అంతులేని అనురాగం. కోపంవస్తే రెండు కొట్టటం మళ్ళీ వెంటనే మర్చిపోయి కలిసి పోయి బ్రతకడమే తెలుసు వాళ్ళకి. ఈ పెళ్లాంట మాటలతో బాధ పెట్టుకోగలిగే భాషా పరి జ్ఞానం వాళ్ళకి లేదు. ఏ కల్చరు నేర్పింది ఈ సంస్కారం ఎంత హాయిగా బ్రతుక గలుగుతారు వాళ్ళు. అరగంట క్రితం భర్తకు, తనకు జరిగిన సంభాషణ గుర్తు కొచ్చి నవ్వొచ్చింది. సంస్కారమనేది బ్యాంకు బేలన్సులలోను, సియట్ కోర్సులోను దొరికేదికాదు. డిగ్రీలలో దొరికేది అంత కంటే కాదు. ఆమె ఆలోచనలకు ఒక రూపం ఏర్పడ్డంలేదు రెండుగంటలసేపు తన భార్య ఒంటరిగా సరాయి మగవాడితో యింట్లో గడిపినందుకే తికమకపడిపోయిన శంకర్రావే దుర్గను కాటువేసిన విషప్పురు గని తెలిస్తే ఆమెకంటికి ఇంకెన్ని రోజులు నిద్ర కరువయ్యేదో.

★




Dattaram-NP-24-Tel.